ప్రపంచం గర్వించే రాజ్యాంగం రచించిన
మహోన్నత వ్యక్తి డా. బి.ఆర్. అంబేద్కర్
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



2లో


సూర్య
18 వ వసంతంలోకి...

మంగళవారం 15 ఏప్రిల్ 2025 పేజీలు 06

# ఆదిలాబాద్ సూర్య
www.suryaa.com

★మంచిర్యాల ★నిర్మల్ ★కొమురం భీం ఆసిఫాబాద్




## దొరల పాలన బద్దలు కొట్టి
# ప్రజా పాలన తెచ్చుకున్నాం

**- ప్రజా సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం- ఆదిలాబాద్ జిల్లా ప్రజల సహాకారాన్ని ఎప్పటిక మరులేనివి- గిరిజనుల వికాసం కోసం ఇందిర గిరిజల వికాస్ పథకం**

**- ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క**





**ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 114,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రజల అకాంక్ష మేరకు దొరల పాలనను బద్దలు కొట్టి ప్రజా పాలనను సాధించుకున్నామని ఉప ముఖ్య మంత్ర మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినడా.బిఆర్ అంబేద్కర్ విగ్రహా అవిష్కరణ,సూపర్ స్పెషాటి ఆసుపత్రి పరిశీలన అనంతరం సోమవారం బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బహిరంసభలో హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమమే ఏజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వమని,గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేసిన వ్యవస్థలను,సంస్థలను బలోపేతం చేసి సంపదను సృష్టించి ప్రజలకు పంచుతామని అన్నారు.మంచిర్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం వెనుకడుగు వేసేది లేదని,ఇప్పటికే రైతు ఋణ మాఫీని రెండు లక్షల వరకు చేయడం జరిగిందని,రైతులు వ్యవసాయం కోసం వినియోగించే పంపుసెట్లకు వాడే విద్యుద్ కోసం 12500 కోట్లు డిస్కంలకు చెల్లిండం జరుగుతుందని అన్నారు.మహిళలు ఉచితంగా బస్సులలో ప్రయాణించడానికి ఆర్టిసీకి సైతం 5500 కోట్లు చెల్లించడం జరిగిందని అన్నారు.మహిళలను కోటీశ్వరులను చేయడానికి డ్వాక్రా గ్రూఫ్ మహిళలకు వడ్డి లేని ఋణాల కోసం ఈ సంవత్సరం 21 వేల కోట్లు కేటాయించడంతో పాటు మరో నాలుటేళ్ళలో మొత్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా బిసి కుల గణన చేసి బిసిల రిజర్వేషన్‌ను 42శాతానికి పెంచడం జరిగిందని అన్నారు.దీంతో కొద్ది మంది చేతులలో ఉన్న అభివృద్ది ఫలాలు అందరికి అందడానికి కుల గణన ఉపయోగ పడుతుందని అన్నారు.ఎన్నికల సమయంలో చేపట్టిన పాదయాత్రలో ఆదిలాబాద్ జిల్లా ప్రజలు చూపిన ఆదరణను ఎప్పటి మరువలేనిదని అన్నారు.గిరిజనుల అభివృద్ధి కోసం ఇందిర గిరిజల వికాస్ పథకాన్ని ప్రవేశ పెట్లడడం జరిగిందని అన్నారు.ఈ పథకంలో గిరిజనులందరు అభివృద్ధి చెందడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటి వరకు 56వేలకు పైగా ఉద్యోగాల నియమాకం చేపట్టడడం జరిగిందని,మరి కొన్ని ఉద్యోగా భర్తీ కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అన్నారు.మంచిర్యాల అభివృద్దిలో భాగంగా రాళ్ళ వాగు పరిసర ప్రాంతాలకు గోదావరి నీటి వల్ల ఇబ్బందు పడకుండా కరకట్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని,జిల్లా కేంద్రం నడి బొడ్డున ఎత్తైన ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని,సూమారు 775 కోట్లకు పైగా నిధులతో మంచిర్యాల నియోజవర్గంలలో అభివృద్ధి పనులను చేపట్టి మంచిర్యాల నియోజకవర్గ ప్రజలకు ఎన్నిక సమమంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర సమాచార సాంకేతిక,ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్,ఇండస్ట్రీస్ & కామర్స్,లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పాటు పడిన బాపు అశయాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ రాజ్యాంగం ఏర్పాటుకు డా.బిర్.అంబేద్కర్‌ను నియమించడం జరిగిందని,ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బాపు ఆశాయాలను,రాజ్యాంగ విలువలను కాలరాయడాకి కంకణం కట్టుకుందని అన్నారు.అలాంటి అవకాశం లేకుండా మనమందరం కృషి చేయాల్సిన అవసరంతో పాటు రాజ్యాంగ ఫలాలను అనుభవించడానికి ప్రతి ఒక్కరు బాపు ఆశయాలను,అంబేద్కర్ విదానాలను ప్రతి ఒక్కరికి తెలియచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల శాసన సభ్యులు పిఎస్ఆర్,ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జ,కొట్నాక తిరుపతి,కాంగ్రెస్ పార్టీ న ా య ం క ం ల ం , వ ా జీ జడ్పీటిసీలు,ఎంపిటీసీలు,కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మహోన్నత వ్యక్తి
### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయ ఆవరణలో జిల్లా జిల్లా కలెక్టర్ రాజార్షి షా జ్యోతి ప్రజ్వలన గావించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలదేవి ఆర్డీఓ వినోద్ కుమార్ ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా కేంద్రంలో
## "రాజ్యాంగ నిర్మాతకు జయంతి సందర్భంగా ఘనమైన నివాళులు."

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**

సామాజిక సమానత్వం, న్యాయం, మానవ హక్కుల పరిరక్షణకు నిలువెత్తు ప్రతిరూపండా. బాబాసాహెబ్ అంబేద్కర్ అని స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.సోమవారం భారతరత్న, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అధికారులు, నాయకులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో మరిచిపోలేని మహానాయకులని, అణచివేతల నుంచి ప్రజలను విముక్తి చేయాలన్న తపనతో ఆయన సాగించిన... ( మిగితా..2లో )



# అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం
### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ సూర్య మేజర్ న్యూస్ :**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 భజయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాసరావు, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, అంబేద్కర్ సంఘం నాయకులు, యువజన సంఘం నాయకులు, వివిధ సంఘాల నాయకులు అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేశారని, సంఘ సంస్కర్తగా, న్యాయవేత్తగా, భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రజాస్వామ్య పరిరక్షణకునిగా సమకాలిన హక్కులు, అంటరాని తనం నిర్మూలన కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడని అన్నారు. జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు మాట్లాడుతూ అసమానతలు, కులవివక్ష ఉన్న రోజుల్లో అత్యున్నత చదువులు చదివి 2 యూనివర్సిటీల నుండి డాక్టరేట్ పొంది భారతరత్నగా చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. భారత రాజ్యాంగం నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర చాలా కీలకమైనదని, నాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే ఈరోజు మనం ఈ స్థాయిలో ఉన్నామని తెలిపారు. రాజ్యాంగం తోనే చట్టాలను రూపొందించడం జరుగుతుందని వివరించారు.

అనంతరం కులాంతర వివాహం చేసుకున్న పలు జంటలకు ఆర్థిక ప్రోత్సాహం కింద ఒక్కో జంటకు 2 లక్షల 50 వేల రూపాయల బాండ్ ను అందజేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, జిల్లా పంచాయతీ బిక్షపతి, మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 15 ఏప్రిల్ 2025

# ప్రపంచం గర్వించే రాజ్యాంగం రచించిన మహోన్నత వ్యక్తి డా. బి.ఆర్. అంబేద్కర్

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**మంచిర్యాల,ఏప్రిల్ 14,సూర్య మేజర్ న్యూస్ :** ప్రపంచం గర్వించే ప్రజాస్వామ్యహిత రాజ్యాంగం రూపొందించిన మహోన్నత వ్యక్తి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమవుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లాలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధిత శిలాఫలకాలను రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్ & కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ & కామర్స్, లెజిస్లేటివ్ ఎఫైర్స్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. దేశ ప్రజలు గర్వించేలా భారతరత్నగా అంబేద్కర్ ను గౌరవించుకోవడం జరిగిందని, అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపల్ సాధారణ నిధులు నుండి 72 లక్షల రూపాయల వ్యయంతో మంచిర్యాల పట్టణంలోని ఐ.బి. చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను శరవేగంగా చేయడం జ ర ం గ ు త ు ం ద ని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల రక్షణ కొరకు 256 కోట్ల రూపాయల వ్యయంతో కార్మల్ పాఠశాల నుండి గోదావరి వరకు కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. 195 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు భవనాల శాఖ పరిధిలో 4 పనులు, మున్సిపాలిటీ శాఖ నందు 30 కోట్ల రూపాయలు, ఎన్.పి.డి.సి.ఎల్. శాఖ పరిధిలో 32 కోట్ల రూపాయలతో 4 పనులు, పంచాయతీరాజ్ పరిధిలో దాదాపు 17 కోట్ల రూపాయలతో 2 పనులు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. పరిధిలోని 31 పాఠశాలలలో 12 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 13 కోట్ల రూపాయల పనులు, సింగరేణి పరిధిలో 12 కోట్ల రూపాయలతో 2 పనులు కలుపుకొని మొత్తం 22 శిలాఫలకాలు ఆవిష్కరించడం జరిగిందని, మంచిర్యాల అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో "రాజ్యాంగ నిర్మాతకు జయంతి సందర్భంగా ఘనమైన నివాళులు."

మొదటి పేజీ తరువాయి..

ఉద్యమం భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలుస్తోందని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ప్రపంచానికే మార్గదర్శకమైన భారత దేశ రాజ్యాంగాన్ని రూపొందించారని, ప్రపంచ మేధావులలో అంబేద్కర్ ముందు వరుసలో నిలుస్తారని అన్నారు. రాజ్యాంగాలు మనుగడలో ఉన్నంతకాలం అంబేద్కర్ పేరు చిర స్థాయిలో నిలుస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం నేటికీ ఇంత పటిష్టంగా ఉందంటే దానికి కారణం అంబేద్కర్ కృషియేనని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల వల్లనే నేడు బడుగు, బలహీన వర్గాల ప్రజలు సైతం అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు.

అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం రూపొందించడంలో బి. ఆర్ అంబేద్కర్ ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. ఆనాడు దేశంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అసమానతలు రూపుమాపాలనే ఉద్దేశంతో రాజ్యాంగంలో వారి హక్కులు పొందుపరచారని తెలిపారు. పేద కుటుంబంలో జన్మించి, ఎన్నో ఉన్నతమైన చదువులు చదివి, ప్రపంచమే గర్వించదగ్గ గొప్ప మేధావిగా అంబేద్కర్ వెలుగొందారని తెలిపారు. సమాజంలో ఉన్న అసమానతలు తొలగించేందుకై అనుక్షణం పోరాడారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అంబేద్కర్ ను మార్గదర్శకంగా తీసుకొని, వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శంకర్, శ్రీనివాస్, లత, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశిదారు అమ్ముతున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్ ..సీఐ సాయినాథ్

**ఆదిలాబాద్(,భీంపూర్) ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్ :** అర్లి(టి)మందపల్లి గ్రామంలో దేశీదారు అమ్ముతున్నరన్న విశ్వసనీయ సమాచారం మేరకు జైనథ్ సిఐ డి.సాయినాథ్, ఏఎస్ఐ సిరాజ్ ,ముంతాజ్, కానిస్టేబుల్స్ మధుకర్, రవీందర్‌లతో కలిసి మహారాష్ట్ర



మాండ్వీ నుండి అక్రమంగా దేశీదారు తీసుకు వస్తున్న ఆత్రం లక్ష్మణ్, ఆశిష్ జైస్వాల్, కుంబెకర్ ప్రభాకర్, ఆత్రం కృష్ణ లను అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 196 దేశిధారు బాటిల్లను సీజ్ చేసామని వారిపై పలు సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలలో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టవద్దని , జిల్లాలో ఎక్కడ దేశిధారు ,పేకాట,మట్కా, గుట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అట్టి వారిపై ఉక్కుపాదం మోపాలని అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనల మేరకు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో నిఘా పటిష్టం చేసినట్లు డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతూనట్లు జైనథ్ సిఐ డి.సాయినాథ్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా దేశీధారు, పేకాట, మట్కా,గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్లయితే సమాచారం (జైనథ్ సి.ఐ 8712659916, భీంపూర్ ఎస్ఐ 8712659931లకు) సమాచారం ఇవ్వలని వివరాలను గోప్యంగా ఉంచుతామని సి.ఐ డి.సాయినాథ్ తెలిపారు.

### మంచిర్యాల కాంగ్రెస్ పార్టీలో

# మంత్రి పదువల చిచ్చు

## - తన గొంతు కోయాలని చూస్తున్నారని ఎమ్మెల్యే పి ఎస్ ఆర్ తీవ్ర ఆరోపణలు.

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 14,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ లో ఆమాత్య యోగం ఎవరని వరిస్తుందో గాని, పార్టీలో చిచ్చు మాత్రం తీవ్రంగా రగిలించింది.సోమవారం కాంగ్రెస్ బహిరంగ సభ వేదిక లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు కాంగ్రెస్ అధిష్టానం పై దిఖర స్వరాన్ని వినిపించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన లో భాగం గా స్థానిక




జడ్పీహెచ్ ఎస్ స్కూల్‌లో నిర్వహించిన సభలో ప్రేంసాగర్ రావు మాట్లాడుతూ తాను గత పది సంవత్సరాలుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ని నిలబెడుతూ వస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకున్నని అన్నారు.రేవంత్ రెడ్డి పి సీ సీ భాద్యతలు తీసుకున్నాక ఇంద్రవెల్లి లో దళిత గర్జన అనే కార్యక్రమం చేపట్టి కాంగ్రెస్ కి దళితులు,గిరిజనలు మద్దతు వచ్చేలా చేసానన్నారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ని ఆహ్వానిచ్చి భారీ బహిరంగ సభ నిర్వహించానని,తెలిపారు.కానీ మొన్న మొన్న పార్టీ లో చేరిన ఒక కుటంబం రాష్ట్రము లో ని అన్ని పార్టీ లు మారి వారు తనకు మంత్రి వర్గ విస్తీర్ణం లో మంత్రి వర్గంలో చోటు రాకుండా ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అ కుటుంబంలో ఇప్పటికే మూడు పదవులు ఉన్నాయని, మంత్రి పదవి కూడా ఇచ్చి ఉమ్మడి ఆదిలాబాద్ ను వారికి రాసి ఇయ్యండి అని అన్నారు.తనకు అన్యాయం చేయొద్దని అధిష్టానంని కోరారు.తనకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వకపోతే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు తీవ్ర అన్యాయం చేసినట్టే అని అన్నారు. తనకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరు అని అన్నారు.ఆదిలాబాద్ జిల్లా ఉద్యమల గడ్డ అని, ఆదివాసీల పక్షాన నేను ఎప్పటికి పోరాడతాను అన్నారు.

### అన్ని వర్గాల అభ్యున్నతికి

# భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కృషి

## - బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.

**బెల్లంపల్లి, ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణం లోని కాంటా ఏరియాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, తరతరాల పీడన అణిచివేత వివక్ష నుంచి దళిత బడుగు బలహీన వర్గాలను విముక్తి చేయడానికి జీవితాంతం కృషిచేసి, సమస్త వ్యవస్థలో సమాన హక్కుల కోసం




పరితపించిన ఆదర్శమూర్తి భారత జాతికి వెలకట్టలేని సేవలందించి భవిష్యత్తు తరాలకు సైతం స్ఫూర్తిదాయకంగా నిలిచిన గొప్ప నేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సేవలు అభినంద దాయకం

### -జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్

**తిర్యానీ ,సూర్య మేజర్ న్యూస్** తిర్యాణి మండల ప్రజల కష్టసుఖాల్లో ముందుంటూ వారి కష్టాలను పాల్పంచుకుంటూ సేవా కార్యక్రమంలో ముందుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్ అభినందించారు. స్థానిక చింతపల్లి రైస్ మిల్ చౌరస్తాలో వెల్డింగ్ షాప్ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్యాల అశోక్ సేవా కార్యక్రమంలో భాగంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు సోమవారం రోజున చలివేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల కష్టల కోసం పాలుపంచుకుంటూ ఉంటుందని అలాంటి వాటిలో కార్యకర్తలు ముందుకెళ్తూ ఉండడం వారిని అభినందిస్తున్నామని తెలిపారు. అనంతరం భీమారం ప్రాథమిక పాఠశాల వైపు వేస్తున్న సిసి రోడ్లను పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్ మండల నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్ టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లం శంకర్, కిష్టయ్య, కరిగంటి బాబు, తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియూ ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్ పై కార్మికులకు అవగాహన సదస్సు

**- ఏఐసిడబ్ల్యుఎఫ్ కార్యదర్శులుగా ఎన్నికైన నాయకులకు ఆత్మీయ సన్మానం**

**- బీఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు**

**మందమర్రి, ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్.**

లేబర్ కోడ్స్ పై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలతో పాటు ఏఐసిడబ్ల్యుఎఫ్ కు సింగరేణి నుండి కార్యదర్శులుగా ఎన్నికైన నాయకులను ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమరి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి అధ్యక్షతన పట్టణంలోని లక్ష్మి భవాని గార్డెన్ లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కార్మికులకు నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న లేబర్ కోడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ పాలకులు కార్మికులను విడదీయడానికి కులమతాల చిచ్చు పెడుతున్నారని, కార్మికులు ఈ గొడవలో ఉండగా ప్రభుత్వం యాజమాన్యాలు కలిసి కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలను తీసుకువచ్చి బడా పెట్టుబడిదారులకు లాభాలను తెచ్చిపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే జాతీయ సంపద అయిన బొగ్గును ప్రైవేటు వారికి సైతం అప్పజెప్పేలా వేలం పాటలను తీసుకురావడంలో విజయవంతం అయ్యారన్నారు. కార్మికులు ఎప్పటికప్పుడు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా చైతన్యవంతమై ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టి ఐక్యంగా కార్మిక సంఘాలను బలోపేతం చేయాలన్నారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శి ఉప కార్యదర్శులు రాజారెడ్డి, మందా నరసింహారావు, నాగరాజు గోపాల్ లు మాట్లాడుతూ సింగరేణిలో ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నాయని, కార్మిక వర్గం తమ వంతు బాధ్యతగా కష్టపడి పనిచేస్తూ సింగరేణి సంస్థను కాపాడుకోవాలని అన్నారు. అధికారులు కూడా రాజకీయ నాయకులను ప్రోత్సహించకుండా కష్టపడి పని చేస్తున్న కార్మికుల మంచి చెడ్డలు చూసుకోవాలని, గుర్తింపు ప్రాథమిక సంఘాల నాయకులు సైతం యాజమాన్యానికి ప్రభుత్వానికి లొంగకుండా సింగరేణి కార్మికుల హక్కులు కాపాడుతూ సంస్థకు భవిష్యత్తును



పెంపొందించాలన్నారు. వచ్చేనెల 20 తారీఖున జరిగే సమ్మెను సింగరేణిలో జయప్రదం చేసేలా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు అన్ని యూనియన్లతో జేఏసీ ఏర్పాటు చేసి సమ్మె చేయించి కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా చేయాలన్నారు. ఈ సమయం కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టుల చేసి కార్మిక వర్గ ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఎన్నికైన తుమ్మల రాజారెడ్డి మంద నరసింహారావు అల్లి రాజేందర్ లకు మేమేంటోలు ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఏరియాలో పలు గనుల నుండి పలువురు మైనింగ్ స్టాప్ తో పాటు యువ కార్మికులు కొత్తగా యూనియన్ లో చేరగా వారిని నాయకులు కండువాలు కప్పి వేజ్ బోర్డు పుస్తకాలు అందజేసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, ఏరియాలోని అన్ని గనుల పిట్ సెక్రటరీలు, మైనింగ్ స్టాఫ్ సిబ్బంది, వంద మంది యువ కార్మికులు పాల్గొన్నారు.

## భూ భారతి కొత్త రెవెన్యూ చట్టం ప్రారంభం

**లోకేశ్వరం,ఏప్రిల్ 14,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పేరుతో రెవెన్యూ కొత్త చట్టాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం శిల్పారామంలో మేధావుల మధ్య



సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడంతో లోకేశ్వరం రైతు వేదికలో రైతులకు భూభారతిపై అవగాహన కలిగేలా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొత్త చట్టంపై అన్నదాతలకు అవగాహన చేశారు.అన్నదాతల సమస్యలను పరిష్కరించేలా ఏడాదిన్నర కష్టపడి ప్రజా ఆమోదంతో తీసుకు వస్తున్న ఆర్ ఓ ఆర్ 2025 లాంచ్ ప్రోగ్రామ్ ను సాదాసీదాగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం రైతాంగానికి నిరాశకు గురి చేస్తున్నదని కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన అంశాల్లో ధరణి పోర్టల్ ఒకటి అందుకే తమ భూములు ఎక్కడికి పోకుండా ధైర్యం నమ్మకం కల్పించేలా భూభారతి అమలుకు శ్రీకారం చుట్టాలని ధరణి బాధితులు కోరడంతో భూభారతి కార్యక్రమం ప్రారంభం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, ఏఈఓలు మౌనిక,భూమేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్సీ దండేవిటల్

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**



రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కాగజ్ నగర్ మార్కెట్ ఏరియాలో గల ఆ మహనీయుని విగ్రహానికి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాబాసాహెబ్ సామాజిక సమానత్వ సందేశాన్ని స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించిన ప్రజా ప్రతినిధులు


**అదిలాబాద్: ఏప్రిల్ 14 సూర్య న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని అదిలాబాదులో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అదిలాబాదులోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ గోడం నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ వంటి మహానీయుడు ప్రపంచ దేశాల్లో ఎక్కడ వెతికిన దొరకలేదని అన్నారు ఆయన చూపిన మార్గంలోనే నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందు సాగుతున్నాయని ప్రజలు కావలసిన హక్కులు చట్టాలను కల్పిస్తున్నాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అన్ని విధాలుగా ముందుకు వెళ్లాలని కోరారు బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగె బ్రహ్మానంద్, దళిత సంఘ నాయకులుబిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అలంకరణ ప్రాయంగా మిగిలిన ఐమాక్స్ లైట్

**జైపూర్ ఏప్రిల్ 14. (సూర్య మేజర్ న్యూస్ :**



జైపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో కొన్ని సంవత్సరాలుగా ఐమాక్స్ లైట్ పనిచేయకుండా అలంకరణప్రాయంగా మిగిలిపోయిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.గత ప్రభుత్వ పాలనలో ఐమాక్స్ లైట్ వసతి ఏర్పాటు చేయడం జరిగింది.రోడ్డు విస్తరణ పనులలో భాగంగా ఉన్నచోట నుండి మరోచోటికి మార్చినట్లు స్థానిక ప్రజలు తెలిపారు.దాని వలన అప్పటినుంచి ఇప్పటివరకు ఐమాక్స్ లైటు వెలుగులు కరువయ్యాయని సమీప వివిధ దుకాణ యజమానులు వాపోయారు. లక్షల డబ్బు వృధా అవుతున్న వైనం మండల నాయకులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రాత్రి సమయంలో వెలుతురు వసతి కోసం,ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్ కాస్త ప్రయాణ ప్రాంగణంలో అలంకరణప్రాయంగా మిగిలింది.రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా దోహద పడే భారీ ఐమాక్స్ లైటు పనిచేయకుండా వచ్చిపోయే ప్రయాణికులకు నిరుపయోగకరంగా దర్శనమిస్తుంది.ఇప్పటికైనా సంబంధిత శాఖ వారు స్పందించి ఐమాక్స్ లైట్ వినియోగంలోకి తీసుకురావాలని మండల అధికారులను ప్రజలు కూర్చున్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం ఆదిలాబాద్ పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించరు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి గా అభివర్ణించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్తశుద్ధి కారణంగా ప్రస్తుతం సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పించడం జరిగిందని తెలిపారు. సమాజంలో అనగారిన వర్గాలకు సమాన గౌరవం కల్పించే దిశగా రాజ్యాంగ కల్పన చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గా అభివర్ణించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి అదనపు ఎస్పీ బి సురేందర్రావు, డిఎస్పి పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి లు పూలను సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సిబ్బంది, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాంపూర్‌లో బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**శ్రీరాంపూర్ ఏప్రిల్ 14 సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో ఎస్ సి ఎం కె ఎస్ శ్రీరాంపూర్ ఏరియా సెక్రెటరీ రాగం రాజేందర్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, సంఘసంస్కర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి (సమానత్వ దినోత్సవ) వేడుకలను శ్రీరాంపూర్ ఎస్ సి ఎం కె ఎస్-బి ఎం ఎస్ యూనియన్ ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి డివిజన్ నాయకులు జాయింట్ సెక్రెటరీ కట్కూరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జేల్లా తిరుపతి, గొల్ల మహేందర్, ఎస్ ఆర్ పి 3 ఫిట్ సెక్రెటరీ కాంపెల్లి తిరుపతి, ఆర్ కె 7 ఫిట్ సెక్రెటరీ మోతే ఓదెల్, ఆర్ కె 6 ఫిట్ సెక్రెటరీ సామల కిషోర్, ఆర్ కె 5 అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ కుమ్మరి చంద్రశేఖర్, ప్రైవేట్ ఎస్ అండ్ పి సి నిరటి




సురేష్ కుమార్, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి పోచంపల్లి భీమయ్య తదితరులు పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది.

# రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఐకే రెడ్డి

**నిర్మల్ ఎప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్.**

డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మాజీ మంత్రి, నిర్మల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఈ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పతనాన్ని సంతరించుకున్నది. ఆయన జీవిత సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం నేటికీ ప్రజల జీవితాల్లో మార్గదర్శకంగా నిలుస్తున్నాయి, అని పేర్కొన్నారు. కులమత భేదాలను తొలగించి, ఒక్కొక్కరికీ హక్కుల్ని



కల్పించేందుకు అంబేద్కర్ పోరాడిన తీరును గుర్తు చేస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అని అన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి, వాటిని అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగ పీఠికను ప్రదర్శిస్తూ, అంబేద్కర్ జీవితం, విజ్ఞానం పట్ల గౌరవం తెలియజేశారు. ధర్మాజీ రాజేందర్ ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్, ముడుసు సత్యనారాయణ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు, మేడరం ప్రదీప్ తాజా మాజీ కౌన్సిలర్, రమణ రెడ్డి పి ఏ సి ఎస్ చైర్మన్, లక్కకుల నరహరి తాజా మాజీ కౌన్సిలర్,కొప్పుల శ్రీధర్ మాజీ ఏ ఏం సి వైస్ చైర్మన్, పాకాల రాంచేందర్, అనుముల భాస్కర్, రవి, నీగులపు సంజీవ్, రాఘవేందర్, వినయ్, గజేందర్ తాజా మాజీ కౌన్సిలర్, సుధాకర్ మాజీ కౌన్సిలర్, వంశీ, మాధవ్ రావు మండల్ కన్వీనర్, ఐటీ చందు మాజీ టెంపుల్ చైర్మన్, పాతని భూమేష్ మాజీ వైస్ ఎంపీపీ, మహేష్ మాజీ టెంపుల్ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని,అంబేద్కర్ భవనంలో భారత రాజ్యాంగ కర్త, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

**నిర్మల్ ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్.**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, సోమవారం పట్టణంలోని







అంబేద్కర్ భవనంలో భారత రాజ్యాంగ కర్త, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పలువులు అధికారులు, కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ గొప్పతనాన్ని తెలియజెప్పారు. అంబేద్కర్ జీవిత చరిత్ర, భారత దేశానికి ఆయన చేసిన సేవలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, సంస్కృతిక సారధి కళాకారులు కళ్ళముందు ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకరయ్య, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, సంఘాల నాయకులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన సిర్పూర్ ఎమ్మెల్యే డా, పాల్వాయి

**కాగజ్ నగర్ , సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఈరోజు భారతదేశం అవిచ్ఛిన్న భూభాగంగా ఉన్నదని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం శక్తివంతం లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం భారత రాజ్యాంగంలోని రాజ్యంగ పీఠికను చదివి వినిపించారు. ఈ జయంతి కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, భాజపా మాజీ పట్టణ అధ్యక్షులు సింధం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్, బాల్క శ్యామ్, సునీల్ మాజీ ఎంపిపి మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, భాజపా మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, ఎస్సీ పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి శ్రీనివాస్, అనంత్ రావు, చప్పిడి సంజీవ్, అర్జున్, సంతోష్, సదానందం, కార్తీక్, సౌరబ్, నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**పెంబి, ఏప్రిల్ 14,సూర్య మేజర్ న్యూస్:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు ఐదు వెంకటేష్ లు అన్నారు. సోమవారం పెంబి మండల కేంద్రముతో పాటు మండలలోని ఇటిక్యాల,మందపెల్లి గ్రామాలలో బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సావాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన రాజ్యాంగ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు గోదూరి బద్దయ్య పంచాశీల జెండాను ఎగురవేశారు. ఇందులో అంబేద్కర్ సంఘం నాయకులు స్వామి,బోరెరమేష్,దేవేందర్,నారపాక రాజన్న,లింగన్న, రాజేందర్, విశ్రాంత ఉపాధ్యాయులు వెంకన్న, వెంకట్రావు, పరమేష్, నరేష్, నవీన్, సాయిరాం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ సమ్మేళనానికి ఎస్ పి ఎం కార్మికులను ఆహ్వానించిన . ఆర్ఎస్ .ప్రవీణ్ కుమార్.

**కాగజ్ నగర్,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్నగర్ పట్టణంలోని ఎస్ పి ఎం స్టాఫ్ గేటు ముందు సోమవారం కరపత్రాల ద్వారా ఆత్మీయ సమ్మేళనానికి ఎస్పిఎం కార్మికులను ఆహ్వానించిన బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఆర్ఎస్పీతో మంగళవారం 15న కోసిని లో సాయంత్రం 4:30 నిమిషములకు జరుగు ఆత్మీయ సమ్మేళనానికి ఎస్పిఎం కార్మికులనురమ్మని ఆహ్వానిస్తూ ఈరోజు సోమవారం ఉదయం 8 గంటలకు ఎస్ పి ఎం గేటు వద్ద కరపత్రాలు ఇచ్చిన బి ఆర్ఎస్ నాయకులు. ఈ యొక్క కార్యక్రమంలో టిఆర్ఎస్ కాఘజ్ నగర్ టౌన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సి.పి. రాజ్ కుమార్, తెలంగాణ ఉద్యమ నాయకులు మోయిన్ టీఆర్ఎస్, ట్రేడ్ యూనియన్ నాయకులు అంబాల ఓదెలు, గోగర్ల కన్నయ్య, సిర్పూర్ పేపర్ మిల్లు ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ రాగులయ్య, నాయకులు జాడి అశోక్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్ పేపర్ మిల్లులో కార్మిక చట్టాలు అమలు చేయకుండా కార్మికులు గతంలో అనుభవించిన హక్కులను సౌకర్యాలను కొనసాగించకుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ శ్రమ దోపిడీ చేస్తున్న జెకె పేపర్ మిల్లు యజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకించారు. బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కృషి వల్ల కార్మిక సంఘాల గుర్తింపుకై ఎన్నికల ప్రక్రియ ప్రారంభించబడిందని, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అదిలాబాద్



డిప్యూటీ లేబర్ కమిషనర్ ను నియమించారని ఎన్నికల తేదీ ఎప్పుడైనా ప్రకటించవచ్చని అన్నారు. మిల్లు ప్రారంభించబడి ఏడు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికి విధుల్లోకి తీసుకోబడని 200 మంది పర్మినెంట్ కార్మికులకు ఓటు వేసే హక్కు కల్పించాలని, అదేవిధంగా పర్మనెంట్ కార్మికుల పని స్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. మూతబడ్డ ఫ్యాక్టరీలను భారతదేశంలోనే ఇప్పటివరకు ఏ పార్టీ ప్రభుత్వం కూడా తెరిపించలేదని ఒక్క బి.ఆర్.ఎస్. ప్రభుత్వం మాత్రమే సిర్పూర్ పేపర్ మిల్లును తెరిపించి కార్మికులకు తిరిగి ఉపాధి కల్పించిందని అన్నారు. కొంతమంది లోకల్ లీడర్ల స్వార్థ ప్రయోజనాల వల్ల బి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఆశించినంత ప్రయోజనం జరగలేదని లోకల్ కార్మికులకు కొంత నష్టం జరిగిందని, భవిష్యత్తులో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో కార్మికులకు అండగా నిలబడతామని, కార్మికుల కి ఎలాంటి అన్యాయం జరగనివ్వమని అన్నారు. నేడు కోసిన్లో జరుగు ఆత్మీయ సమ్మేళనానికి కార్మికులు పెద్ద ఎత్తున హాజరై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో జరుగు సహా పంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**నిర్మల్ ఏప్రిల్ 14, సూర్య మేజర్.**

నిర్మల్ పట్టణం బంగల్ పేట్ కు చెందిన సుంకరి నరేష్ కు అనారోగ్య కారణంగా నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం



రూ.90,000/- ల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేసారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రులలో డబ్బులు వెచ్చించలేని స్థితిలో ఉన్న పేదలకు సీఎంఆర్ ఎఫ్ ఎల్ ఓ సి ఎంతో ఉపయోగకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ఆకుల కార్తీక్, నాయకులు విజయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**నిర్మల్ ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ పట్టణంలోని గాంధీచౌక్లో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విషు మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెడిసెమ్మ రాజు, ఆకుల కార్తీక్ , సుంకరి సాయి, సాదం అరవింద్, నరేందర్, నరేష్, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**జైపూర్,14ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ , పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి అంగరంగ వైభవంగా ఆవిష్కరించారు. సోమవారం స్థానిక మండలంలోని అంబేద్కర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట విగ్రహ ఆవిష్కరణకు భారీ ఏర్పాట్లు చేశారు. బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు డీజే చప్పుడుతో నృత్యాలు చేస్తూ, పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జయంతి ఉత్సవాల కోసం స్థానిక మండలం తో పాటు పరిసర మండలాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన వారి కోసం పెద్ద మొత్తంలో భోజన వసతి ఏర్పాట్లు చేశారు. స్థానిక మండల కేంద్రంలోని ఎస్ టి పి పి అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే వివేక్ ని, ఎంపీ వంశీకృష్ణని ఘనంగా



సన్మానించారు. అనంతరం అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఎమ్మెల్యే వివేక్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పైన దేశవ్యాప్తంగా కేంద్రంలోని అధికార పార్టీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు సమావేశాల్లో అధికార పార్టీ నేతలు ప్రతిపక్ష నాయకులకు అవకాశం ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమైన అంశాలను మాట్లాడేటప్పుడు అడ్డుపడడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే ముందుచూపుతో విషయాలన్నీ గ్రహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సుదీర్ఘమైన సమయం తీసుకుని రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం పరితపించి పోరాటం చేసి రాజ్యాంగం అమలులోకి తీసుకువచ్చిన గొప్ప నేత అని అంబేద్కర్ను కొనియాడారు. రాష్ట్రాలన్నీ ఏకమై దేశ ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఎంత దూరమైనా వెళ్లి,ఎంత పెద్ద యుద్ధమైనా ఎదుర్కోవాలన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ దాదాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో గల అంబేద్కర్ విగ్రహాలకు పలువురు నాయకులు, పూలమాలలు వేసి, అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు.

### డాక్టర్ పట్టా అందుకున్న
## ఆదివాసీ యువకుడు

**కాసిపేట, ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలం నాయకపు గూడకు చెందిన రొడ్డ దినేష్ ఎంబీబీఎస్ పూర్తి చేసి పట్టా అందుకున్నాడు. దినేష్ తండ్రి కిష్టయ్య దేవాపూర్ సిమెంట్ కర్మాగారంలో విధుకునిర్వహిస్తున్నాడు. దినేష్ 2019 - 2025 వరకు ఉస్మానియా కళాశాలలో ఎంబీబీఎస్ చదివి, 174వ గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ఎంబీబీఎస్ పట్టా అందుకున్నాడు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నాడు. బాస్కెట్ బాల్, వాలీ బాల్ క్రీడల్లో రాణించి చాంపియన్షిప్‌గా నిలిచాడు. ఎంబీబీఎస్ పూర్తి చేయడంతో దినేష్ ను పలువురు అభినందిస్తున్నారు.




## ఏ ఒక్కరికి దక్కని గౌరవం అంబేద్కర్ సొంతం
### - అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు
### - చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**మందమర్రి, ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్.**

రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వల్లనే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామని, ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేది కావని, ఏ ఒక్కరికి దక్కని గౌరవం అంబేద్కర్ సొంతమని అందుకే ఆయన అందరివాడు అయ్యాడని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త, భారత రత్న



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను సోమవారం మందమర్రి పట్టణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం మందమరి పట్టణ కన్వీనర్ మోయ్య రాంబాబు ఆధ్వర్యంలో సింగరేణి పాఠశాల ముందర గల అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి పాల్గొని జెండా ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల సమర్పించి, అంజలి ఘటించి, కేకే కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేద్కర్ ఒకరిని అన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ సామాజిక న్యాయం, సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

### మహిళ చికిత్సకు లక్షన్నర ఎల్ఓసి అందజేత.

**కాగజ్నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్లో సోమవారం సిర్పూర్ నియోజకవర్గంలోని చింతలమానేపల్లి మండలం రణవెల్లి గ్రామానికి చెందిన జాటోత్ సరోజకు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసమై సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 1.50 లక్షల ఎల్ ఓ సి లెటర్ ను వారి కుమారుడు నాగరాజుకు సిర్పూర్ ఎమ్మెల్యే డా , పాల్వాయి హరీష్ బాబు పీ.ఏ. అందజేయడం జరిగింది.



### సింగరేణి ఆధ్వర్యంలో
## అంబేద్కర్ జయంతి వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్.**

భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ గ్రీన్ పార్క్ లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్ హాజరై సింగరేణి ఎస్సీ ఎస్టీ నాయకులు, ఉద్యోగులతో కలిసి జెండా ఆవిష్కరించి పూలమాలతో అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. తదనంతరం గ్రీన్ పార్క్ నుండి సీఈఆర్ క్లబ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఈఆర్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సభలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటగా అందరికీ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ మన దేశానికే కాక ప్రపంచమంతటికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. బిఆర్ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త, తన జీవితం పీడిత జనోద్ధరణకు జరిపిన విరోచిత చరిత్ర తాను నమ్మిన దానిని లక్ష్య శుద్ధితో ఆచరించి సాహోసోపేతుడైన సత్యవాది. తాను తీసుకున్న నిర్ణయాలపై తాను నిలబడగల ధైర్యవంతుడు, భారతదేశంలో ఉన్న పేదవారికి బడుగు బలహీన వర్గాలకు ఆయన దేవుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆఫ్ ద ఫంక్షన్ పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ ఎస్ రమేష్, ఏజీఎం ఈ&ఎం ఏరియా ఇంజనీర్ వై వెంకటరమణ, ఎస్సీ



ఎంప్లాయిస్ లైసెన్ ఆఫీసర్ డివైపిఎం కే మైత్రేయ బంధు, ఎస్టి ఎంప్లాయిస్ లైసెన్ ఆఫీసర్ జి బాబు, బీసీ ఎంప్లాయిస్ లైసెన్ ఆఫీసర్ ఎండి ముస్తఫా, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ దాసరి సుదర్శన్, సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ డివై జనరల్ సెక్రెటరీ దామెర ప్రవీణ్,సింగరేణి ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టీ తారాచంద్,సింగరేణి ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రెటరీ ఏ రవి, సింగరేణి ఎస్పీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ ఏ రవికుమార్, ఎస్సీ అండ్ ఎస్టీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కే తిరుపతి, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో
## అంబేద్కర్ జన్మదిన వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలను భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మందమర్రి మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి వేల్పుల రవి పాల్గొని జెండాను ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహనికి పులమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి వేల్పుల రవి మాట్లాడుతూ సంస్కరణలకు ఆధ్యుడు అంబేద్కర్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాలు దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించుకున్నామని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. రాజ్యాంగం పరిరక్షణ కోసం పనిచేయాలని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అంబేద్కర్ ఆలోచనలకు ఆశయాలకు అనుగుణంగా సమసమాజ స్థాపనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, నజీర్, ఫెరోజ్, సంకె శ్రీనివాస్, జంపయ్య, అడప రాములు, పెంచాల మధు, రవీందర్ రావు, రాజారాం, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో సహపంక్తి భోజనం

**కాసిపేట, ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సన్నబియ్యం పథకం అమలుచేయడంతో కాసిపేట మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ చిత్రపటాలకు క్షిరాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యంతో సహపంక్తి భోజనం నిర్వహించారు. మండల అధ్యక్షుడు



రత్నం ప్రదీప్ మాట్లాడుతూ పేదవారు గొప్పగా బ్రతకాలని మంచి నాణ్యమైన భోజనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కుటుంబంలోని ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కాసిపేట మండలాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రౌతు సత్తయ్య, మైధం రమేష్, గోలేటి స్వామి, శ్రీను, సురేష్,పోషన్న, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణతో సురక్షిత భారతాన్ని నిర్మిద్దాం - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఏప్రిల్14,సూర్య మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించి సురక్షిత భారతాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సంబంధిత కరపత్రాలు, గోడప్రతులను అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణలో భాగంగా జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 20వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని4 అగ్నిమాపక కేంద్రాల అధికారులు, అగ్నిమాపకులు, వివిధ రకములైన ఆవరణలు అనగా ఆసుపత్రులు, సినిమా థియేటర్స్, రైల్వే స్టేషన్,ఫంక్షన్ హాల్స్, పాఠశాలలు, కళాశాలలు,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ రకాల వ్యాపార, వాణిజ్య భవనములు, గోదాములు మొదలగు ఆవరణలు సందర్శించి అగ్ని ప్రమాదముల పట్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుట, అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరముల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టి వారికి అగ్ని ప్రమాదముల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, చెన్నూర్ ప్రాంతాలలోని అగ్నిమాపక కేంద్రాల అధికారులు వారి కేంద్రాల పరిధిలో అగ్ని ప్రమాదాల నివారణ పై విస్తృత స్థాయి ప్రచారం చేపట్టాలని, అత్యవసర సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. మంచిర్యాల అగ్నిమాపక కేంద్రం పరిధిలో 8712699195, 8712699194, బెల్లంపల్లి అగ్నిమాపక కేంద్రము 8712699199, 8712699198, జన్నారం అగ్నిమాపక కేంద్రము 8712699197, 8712699196, చెన్నూర్ అగ్నిమాపక కేంద్రం 8712699201, 8712699200 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేడ్కర్ 134 వ జయంతి వేడుకలు.

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్**

మండలం డబ్బా, రన్వెల్లి గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించి మహనీయుని విగ్రహానికి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాబాసాహెబ్ యొక్క సామాజిక సమానత్వ సందేశాన్ని స్మరించుకుంటూ సోమవారం శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అంబేడ్కర్ వాదులు ఎమ్మెల్సీకి శాలువాతో సత్కరించారు. అలాగే చింతలమానేపల్లిలో ఎమ్మెల్సీ



ఆదేశానుసారం మండల కన్వీనర్ ఉమా మహేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా మన రాష్ట్రంలో ఎస్సీ కేటగిరేసన్ చేస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా బిల్లు ఆమోదింపజేసిన తెలంగాణ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అంబేడ్కర్ వాదులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, కాంగ్రెస్ మండల కన్వీనర్ సుంకరి ఉమా మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి మహేష్, విజయ్ , శంకర్, పోశం, శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, అంబేడ్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ చందాలో...

మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. మండలం లోని చామన్ పెల్లి, పీచరా, రాచపూర్‌లో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ కు నివాళులు అర్పించారు.చామన్ పెల్లిలో యువకులు అంబేద్కర్ చిత్ర పటాలతో భారీ ర్యాలీ తీశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలెనే ప్రజలకు స్వేచ్ఛ, సమాన హక్కులు, సమానత్వం కలిగి ఉన్నారని ఆయనను కొనియాడారు. మునిపెల్లి గ్రామం లో యువకులు, నాయకులు జెండా ఎగరవేసి అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు కమల్ కోట వెంకట్ రెడ్డి,రాంపెల్లి రమేశ్,గురాల లింగారెడ్డి,నూతికాడి చిన్న రాజ రెడ్డి,కమల్ కోట రాజా రెడ్డి,షేక్ నద్పిఅమీర్,యువకులు మేదరి భూమెష్,అచ్చ రాజేశ్వర్,ఈరది గంగాధర్,కుంటాల అరుణ్,సంతోష్, రాము, సాయిక్రిష్ణ,హరీష్,



డింపుల్,రాజు,సిద్దు,శివ తదితరులు పాల్గొన్నారు.

**వాంకిడిలో...**

మండల కేంద్రంలో బాబాసాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు హర్షాతిరేకాల మధ్య ఘనంగా నిర్వహించారు. జేత్వన్ బుద్ధ విహారంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం బౌద్ధ మహాసభ అధ్యక్షులు జయరాం ఉప్రే పంచశీల జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రసంగిస్తూ అంబేద్కర్ సేవలు, సామాజిక సమానత్వం కోసం ఆయన పోరాటాన్ని గుర్తుచేశారు. బుద్ధ విహార నిర్మాణానికి దుర్గాజీ ముక్కాజీ దుర్గే రూ.1,11,111 విరాళంగా అందించారు. ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే విశ్వ ప్రసాద్‌ను కూడా సన్మానించారు.మండలంలోని ఖమాన, కనర్గాం, ఇందాని, ఖిరిడి తదితర గ్రామాల్లోనూ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, పంచశీల, ధమ్మచక్ర జెండాలను ఎగురవేశారు. అన్నదాన కార్యక్రమాలు, శోభాయాత్రలు నిర్వహించి ప్రజలలో చైతన్యం నింపారు.కార్యక్రమంలో సునీల్, హంసరాజ్, విలాస్, రాజేంద్రప్రసాద్, శ్యామ్ రావు, మాజీ ఎంపీపీ విమల భాయ్ ముందే, ఆర్థిక దుర్గే, దీపక్ ముండే, రమాబాయి మహిళా మండల్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్క పౌరుడికి అందాలనేదే అంబేద్కర్ సిద్ధాంతం - జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్

**తిర్యాని ,సూర్య మేజర్ న్యూస్**

రాజ్యాంగ పలాలు ప్రతి ఒక్క పౌరునికి అందాల అన్నదే అంబేద్కర్ యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా స్వేచ్ఛగా జీవిస్తున్నారు అంటే అంబేద్కర్ ప్రజలకు ఇచ్చిన వరమని కొనియాడారు. ప్రజల స్వేచ్ఛ జీవితం అంబేద్కర్ వేసిన పూలబాటయని అతని ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అంబేద్కర్ సిద్ధాంతాలను పరిగణోలకి తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రజల అనంత ఒక్కటి చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అంబేద్కర్ సిద్ధాంతాన్ని ఎన్నుకుందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విగ్ర ప్రారంభోత్సవానికి సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి ఎస్ఐ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, నాయకులు పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చింతలమానేపల్లిలో...**

మండలంలోని తాసిల్దార్, ఎంపీడీవో, గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంఈఓ జయరాజ్, మండల సీనియర్ అసిస్టెంట్ జాఫర్, జూనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ అపార్డినేటర్ వీఆర్ఏ, కార్యదర్శి హసీఫ్ అలీ, మాజీ సర్పంచ్ ప్రసాద్, పురుషోత్తం చారి కృష్ణ, నీల గౌడ్, ఆకాష్, శ్రీనివాస్, పాపయ్య, తిరుపతి గౌడ్, విలాస్, తదితరులు పాల్గొనడం జరిగింది.

**గుడిహత్నూర్‌లో...**

గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో గుడిహత్నూర్ మండల బిజెపి నాయకులు జిల్లా నాయకులూ పాల్గొన్నారు.మండల అధ్యక్షుడు కేంద్రే శివాజీ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణాన్ని చేపట్టి భారతదేశానికి ఒక నిర్మాణాత్మక సూచికను అందించారన్నారు,మన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా పేరు గడించడానికి కారణం అంబేద్కర్ అన్నారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఆ య ం న న ం



వర్ణించారు. అంబేద్కర్ బలహీన వర్గాలకే కాకుండా భరతజాతి అంతా గర్వించే విధంగా చేసిన మహోన్నతవ్యక్తి అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గుడిహత్నూర్ మండల బిజెపి దళిత-మోర్చ అధ్యక్షులు మహేష్ నేత, సీనియర్ నాయకులు వాగ్మారే శైలేందర్, వామన్ పాటిల్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విడిసి ఆధ్వర్యంలో అంబేడ్కర్ 134 వ జయంతి వేడుకలు.

**గుడిహత్నూర్ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ :**

గుడిహత్నూర్ మండలంలోని తోషం గ్రామంలో విడిసి ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విడిసి నాయకులూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విడిసి అధ్యక్షులు దేవిదాస్ మాట్లాడుతూ సమాజంలో



అట్టడుగు వర్గాలు పేదలతో పాటు ప్రతి ఒక్కరికి రాజ్యాంగ హక్కులు దక్కేల అంబేడ్కర్ ఎనలేని కృషి చేశారని ఆయన అన్నారు. భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన అంబేడ్కర్ దేశానికి గర్వకారణమని చురకైన సంఘసంస్కర్తగా, ప్రముఖ న్యాయవాదిగా చిరస్మరణీయుడని కొనియాడారు.యువకులు అంబేడ్కర్‌ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు విజయ్ రెడ్డి,జునుగూరు మహేష్,పస్తాపూరే బాలాజీ, కామెరి గోపాల్,జమీల్ ,ఆరిఫ్, భండారి విజయ్,
తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

**కెరమెరిలో....**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మాజీ వాయిస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సుజాయిత్ ఖాన్, ఆదివాసి మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోవ ఇందిర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దళిత సమాజానికి రిజర్వేషన్ ఫలాలు అందడంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. దళిత అభ్యుదయానికి సంఘటితంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, టి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోర్ల వెంకటేష్, గోగర్ల అశోక్, మాజీ ఎంపీటీసీ గోగర్ల రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ ఇనూస్, ఉత్తం నాయక్, అంబేద్కర్ మెమోరియల్ అధ్యక్షుడు గైక్వాడ్ శివాజీ, రాంచందర్, కోహలట్కర్ రమేష్ దళిత సంఘాల నాయకులు జాదవ్ సాంబ,కంబాల వినేష్, మిలింద్, సంతోష్, బాలాజీ,సురేష్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.